# గొప్పన ద్రోహం

**అడుసుమిల్లి వెంకటేశ్వరరావు**

రాణీపూర్‌రోడ్డు దగ్గర నన్నూ, నా సామాన్నీ దించేసి బస్సు దుమ్ములేపుకుంటూ సాగిపోయింది. నిర్మానుష్యంగా ఉంది ఆ ప్రదేశమంతా. మా కాలేజీ వాన్ ఆ చుట్టుప్రక్కల ఎక్కడయినా ఉందేమోనని చూశాను. ఉన్న జాడేమీ కన్పించలేదు. కొంచెం ఆందోళన పడ్డాను.

సాయంత్రం అయిదున్నరయింది. శీతాకాలపు సూర్యుడు అప్పుడే అస్తమిస్తున్నాడు. రాణీపూర్ అక్కడకు అయిదారు క్రోసులుంటుంది. ఆ ఊళ్లో మశూచి ఉధృతంగా ఉందని రిపోర్టులు రావటంతో ప్రభుత్వం మా మెడికల్ కాలేజీనుంచి సహాయం కోరింది. ఫైనలియర్ నుంచి పదిమందిని ఎన్నిక చేసి, అనుభవమున్న డాక్టరుతో ఆ ఊరికి బయల్దేరమని ప్రిన్సిపాలు ఆదేశించారు. ఎభయిమైళ్ల దూరంలో ఉన్న పల్లెటూరుకు పోవటానికి ముందు ఇష్టపడకపోయినా, స్వంత బాధ్యతమీద కొన్ని కేసులు కుదిర్చే అవకాశం దొరుకుతుంది కదాన్న సంతోషంతో బయలుదేరాము. కొన్ని మందుల నిలవ తక్కువగా ఉండటం మూలాన, వాటిని కొని మర్నాడు తీసుకువచ్చేందుకు నన్ను వదిలేసి, మిగతావాళ్లు కాలేజీ వ్యానులో బయల్దేరి వెళ్ళిపోయారు. నేను వచ్చే సమయానికి రోడ్డుదగ్గర వ్యాను సిద్ధంగా ఉంచుతామన్నారు. మరెందుకనో ఇంతవరకూ రాలేదు.

ఏం చేయాలో నా కేం పాలుపోవటంలేదు. రాత్రి తలదాచుకునేందుకయినా చుట్టుప్రక్కల కొంపయినాలేదు. పైగా నాతో మందు పెట్టెలు. చీకటి పడుతూన్నకొద్దీ ఆందోళన పెరుగుతోంది. చలి మొదలయింది. ఓవరుకోటు తీసి వేసుకున్నాను.

ఇంతలో ఆపద్బాంధవుల్లా నలుగురు పిల్లలు పందుల్ని తోలుకుంటూ వస్తున్నారు. వాళ్లను చూడగానే ప్రాణంలేచివచ్చినట్లయింది. నా ఓవరు—కోటూ—అదీ చూసి, కబుర్లాపేసి నా వంక ఆశ్చర్యంగా చూస్తున్నారు దూరంగా నుంచుని. దగ్గరకు పిలిచి, వాళ్ల నడిగాను, ఆ పరిసరాల్లో సత్రం ఏదయినా ఉందేమోనని. అక్కడకో అరమైలుదూరంలో ఉందన్నారు. నా గోడులంతా చెప్పగానే ఆ ఊళ్లోనే ఒక హోటలుందనీ, రాత్రికి అక్కడే ఉండవచ్చుననీ చెప్పారు. ఇంతసేపూ నా భాష వాళ్లకర్థమయిన మాట ఎలా ఉన్నా, వాళ్ళ మాటలు అర్థం చేసుకోవటానికి చాలా ఇబ్బందిపడ్డాను. గడచిన నాలుగయిదు సంవత్సరాలు ఉత్తరదేశంలో ఉన్నా, ఈ విధంగా గ్రామాలకేసి వచ్చిన పాపాన పోలేదు. ఇప్పుడు అనుభవం అయింది పట్నాలలో మాట్లాడే హిందీ భాషకూ, పల్లెల్లో వాడే వ్యావహారిక భాషకూ ఉచ్చారణలోనూ, అర్థంలోనూ ఎంత భేదం ఉంటుందో. పైన లిస్తానేనంటే పెట్టెలు తలలమీది కెత్తుకున్నారు నన్ను హోటలుకు చేర్చేందుకు. వాళ్ల వెనకే బయల్దేరాను బ్రతుకు జీవుడాని.

ఊళ్లోకి చేరేప్పటికి బాగా చీకటి పడిపోయింది. అక్కడ అక్కడ కొందరు మండుతున్న కుంపట్ల చుట్టూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఓ ఇంటిముందు పెట్టెలు దించి, నలుగురు కుర్రాళ్లూ లోపలికి పరుగెత్తారు పోటీలు పడుతూ. అదే నను కున్నాను వాళ్లు చెప్పిన హోటలు. పల్లెటూళ్లలో ఉండే టీ కొట్టులాగే ఉంది. కొట్టు యజ[మాని] కాబోలు లాంతరుతో ఇవతలకు వచ్చాడు ...
ళ్లతోపాటు నమస్కారంచెప్పి, ఎంతో వినయ[ంగా] మాట్లాడుతూ, నాలాంటివాళ్లు తన హోట[లుకు] రావటం మహా భాగ్యమనీ, ఆ రాత్రికి న... కే... లానీయననీ చెప్పాడు. కుర్రాళ్లు పెట్టెలు ... పెట్టారు. తలో పావలా చేతుల్లో వేయగానే 'ధ... ఋ' చెప్పి పరుగెత్తారు హుషారుగా.

ఆ కొట్టు యజమాని తన పేరు రాంభాయ్ ... చెప్పుకున్నాడు. ప్రయాణంలో అలసిపోయి ఉం[టా]నని బిస్కట్లూ, 'చాయ్' తెచ్చిపెట్టాడు. భో... ఓ అరగంటలో అయిపోతుందని చెప్పి, నా ద... కూర్చున్నాడు కబుర్లు చెబుతూ. తన కుటు[ంబ] విషయాలూ, ఊరి విషయాలు చెప్పాడు. ... పటగా ఉన్నా, నేనూ కుతూహలంగా అక్కడి ప్ర... జీవితాల గురించి, ఆచార వ్యవహారాల గురించీ ... తెలుసుకున్నాను. డాక్టరీ చదువుతున్నానని తెలి[సు]కుని మరింత గౌరవం చూపించాడు. వాళ్ల చిన్నవా[డి]యికి జ్వరంగా ఉందనీ, ఏదయినా మందివ్వ[మ]ని కోరాడు. బ్యాగు తెరచి కొన్ని బిళ్ల లిచ్చి ఎలా వాడేది వివరంగా చెప్పి. వెంటనే, లోపలికివెళ్లి ... పుందిచ్చివస్తానని.

చుట్టూ పరిశీలిస్తూ కూర్చున్నాను. గదికి మ... లాంతరు వ్రేలాడుతోంది. గోడల ప్రక్కనే బల్ల... వాటికి ముందు 'టేబిల్సు' లాగా కొంచెం పె... బల్లలు అమర్చబడి ఉన్నాయి. ఒక మూలగా ఏ... యున బల్లమీద గ్లాసులూ, కప్పులూ, ప్లేట్లూ ... ఉన్నాయి. దాని ప్రక్కనే బీరువాలో ఏవో తినుబం[డా]రాలు అద్దంలోంచి కనిపిస్తున్నాయి. క్రింద అర... చిన్నవీ, పెద్దవీ సీసాలు వరసగా పర్చబడి ఉన్నా[యి]. అవెందుకో నా కర్థం కాలేదు.

ఇంతలో నా నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ అయిదా[రు]గురు వ్యక్తులు బిగ్గరగా నవ్వుకుంటూ వచ్చి, రెం[డు] బల్లల్ని ఆక్రమించారు. వాళ్లేం మాట్లాడుకుం[టు]న్నారో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించేంత[లో] రాంభాయ్ త్వరగా నా దగ్గరకు వచ్చి, నెమ్మది[గా] చెప్పాడు: ఇకనుంచి ఆలగా జనం రాగటానికి వస్తా ర[నీ] నన్ను పై గదిలో విశ్రాంతి తీసుకోమనీ. నెమ్మ[ది]గా జ్ఞప్తికి వచ్చింది ఆ ప్రాంతంలో ప్రొహిబి[ష]న్ లేదని. బీరువాలో సీసాల ఉపయోగమూ తెలిసిం[ది]. లేచి రాంభాయ్‌ని అనుసరించాను.







## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములోమీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు. చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY.**




**కాల్గేట్ టూత్ బ్రష్**
**మీ దంతములను**
**ఎక్కువ శక్తివంతముగా**
**శుభ్రపరుచునట్లుగా**
**తయారైనది!**

శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలిభాగము ను. వెలుపలిభాగమును ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచును.... మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టి పరచును। కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగా నుంచండి.

* గట్టివి * మీడియం * మెత్తవి

అంతేగాక డీలక్సు ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును।

శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది!





# నమ్మకద్రోహం

చెక్కలతో అమర్చబడిన మెట్లమీదికి దారి తీశాడు. ఎక్కుతూంటే ఎక్కడ కూలిపోతాయో అన్నంతగా ఊగుతున్నాయి అవి. పైన కూడా బల్లలు, టేబిల్సు అమర్చబడి ఉన్నాయి, క్రింద లాగానే. కాకపోతే ఇవి కాస్త మంచివి. ఎవరైనా నాబోటివాళ్ళు వచ్చినప్పుడు ఉపయోగిస్తూంటా డట ఆ గదిని. లాంతరు గది మధ్యలో వ్రేలాడదీసి క్రిందికి వెళ్ళిపోయాడు భోజనం త్వరగా తీసుకు వస్తానంటూ.

గోడలు చెక్కతో అమర్చబడ్డాయి, ఎక్కడా సందు లేకుండా. కిటికీ తలుపులు తెరచి బయటకు చూశాను. చిమ్మచీకటిగాఉండి ఏమీ కన్పించలేదు. చలిగాలి జివ్వుమని వీస్తూంది. తలుపులు మూసేసి పచార్లు చేస్తున్నాను, భోజనానికి ఎదురు చూస్తూ.

ఏవో ఆలోచనలతో ఓ అరగంట గడిచిపోయింది. ఆలస్యానికి మన్నించమంటూ, భోజనంతో తయా రయ్యాడు రాంభాయ్.వేడి వేడి రొట్టెలూ, కూరలూ చూచేసరికి కాస్త రిలీఫ్‌వచ్చినట్టయింది. అన్నీ సిద్ధంగా అమర్చి వెళ్ళిపోయాడు.

భోజనం చేస్తున్నాను. క్రింద కోలాహలం కొంచెం తగ్గింది. ఇంతలో బలంగా అడుగులువేస్తూ మెట్లెక్కుతున్న చప్పుడైంది. అది రాంభాయ్ వస్తున్న ధ్వనికాదు. ఆ భారానికి మెట్లు కూలి పోకుండా యెలా ఉన్నాయో అని ఆశ్చర్యం వేసింది. నేను కూర్చున్న స్థలం కూడా అదురుతోంది. ఎవరా అని విస్మయంతో చూస్తున్నాను. యాభై అయిదేళ్ళ వయస్సుంటుంది. దృఢంగా ఉన్నట్టగు పిస్తున్నాడు చూట్టానికి. తలమీది 'హేటు' తీసి బల్ల మీద విసిరికొట్టి, విసుగుతో పెద్దగా ధ్వనిచేస్తూ, కూర్చున్నాడు. పాతకాలపు మిలిటరీ—కోటు వేసు కున్నాడు.పేంటూ అలాంటిదే.బాగా మాసిపోయాయి. బొద్దుమీసాలు. బాగా మాసిపోయిన గడ్డం. ఆశ్చర్యంగా చూస్తున్న నన్నుచూసి, పెద్దగా ఛీత్కారం చేశాడు. అతని ముఖం చాలా క్రూరంగా, భయం కరంగా ఉంది. కళ్ళల్లో కన్పించే కాఠిన్యం నన్నేకాదు, ఎవరినయినా బెజారెత్తించేట్టుగాఉంది. ఎడమవైపు కణతమీది మచ్చా, సగం తెగిపోయిన చెవీ వికృతంగా కొట్టవచ్చినట్టు కన్పిస్తున్నాయి. రొట్టెలు తింటూనే అతనివైపు అదే పనిగా చూస్తున్నాను. ఆ వ్యక్తి కూడా నా కోస్యం ఏమీ పట్టించుకోనట్టు కన్పించినా, మధ్యలో నావంక చూస్తూనే ఉన్నాడు.

అతని సంగతి బాగా తెలుసు కాబోలు. చాల త్వరగా తెచ్చాడు రొట్టెలూ, గుడ్లూ,రెండు పీసాలూ. మౌనంగా తీసుకువెళ్ళిపోయాడు రాంభాయ్ నా ముందు నుంచి ప్లేట్లూ, గ్లాసూ. నాకో కప్పు టీ తెచ్చి పెట్టమని చెప్పాను.

ఆ విచిత్రవ్యక్తి వంకే చూస్తూ కూర్చున్నాను టీ వచ్చేంతవరకూ. చాలా ఆతృతగా తింటున్నాడు రొట్టెలు. లోపల గుండెలు పీచుమంటున్నా, అతని గురించి తెలుసుకోవాలన్న కుతూహలంగాఉంది నాకు. తినటం ఆపి, రెండు గుక్కల్లో పూర్తి చేశాడు ఓ పీసాని. ఇంతకుముందున్న విసుగు అతని ముఖం

లోంచి మాయమయింది. కళ్లల్లో ఇందాకటి క్రూరత కన్పించలేదు. నా వంక అసహ్యంగా చూడటం మాని వేశాడు.

ఇద్దరిమధ్యా నిశ్శబ్దాన్ని తొలగిస్తూ, తనే అడిగాడు: "ఈ ఊరేం పనిమీద వచ్చా వబ్బాయ్?" అని. అనుకోకుండా ఆ వ్యక్తి మాట్లాడించటం మూలాన ఆశ్చర్యంతో తడబడుతూ సమాధానాలు చెప్పాను. ఆ తర్వాత నా గురించిన అన్ని విషయాల్నీ సేకరించుకున్నాడు. అతని బొంగురుగొంతు వినడానికి దుర్భరంగానేఉంది. నాతో మాట్లాడుతూనే, తింటూ తాగుతున్నాడు.

భోజనం పూర్తిచేసి నా ఎదురుగా వచ్చి కూర్చున్నాడు. దూరానికి గంభీరంగా కన్పించినా, అతని ముఖంలో చాలాకాలంగా నిలిచిపోయిన విచారరేఖలు దగ్గరగా పరిశీలించాను. ఆరోగ్యం సరిగ్గా ఉన్నట్టు లేదు. ఆయాసంగా ఊపిరి పీలుస్తున్నాడు. అతను తాగే నాటుసారాయి ప్రభావం అయిఉండవచ్చు. కళ్లు మత్తుగా, ఎర్రగా ఉన్నాయి. చేతి వేళ్లతో లయగా బల్లను మ్రోగిస్తున్నాడు. రాంభాయ్ టీ తెస్తూ, నా వంక ఆశ్చర్యంగా చూశాడు. ఆ వ్యక్తితో మాట్లాడటం అతనికి వింతగా ఉన్నట్టుంది. దిగి వెళ్తున్న రాంభాయ్‌తో 'మరో రెండు' అన్నాడు ముక్తసరిగా. సాసరులో సగం టీ పోసుకుని మిగతా కప్పు అతనిముందుకు తోశాను మర్యాదపూర్వకంగా. భోజనం అయ్యాక 'చాయ్' తాగే అలవాటు లేకపోయినా, మర్యాదకోసం తాగుతున్నానంటూ చేతిలోకి తీసుకున్నాడు కప్పు. రాంభాయ్ సీసాలు అతని ముందుంచి వెళ్ళిపోయాడు.

తెగిన అతని చెవివంక చూస్తున్నకొద్దీ అదెలా జరిగిందో తెలుసుకోవాలనిపించింది. ఉండబట్టలేక అడిగాను. నా ప్రశ్న వింటూనే అతని ముఖంలో ఛాయామాత్రంగా భయమూ, బాధా కదిలాయి. బరువుగా నిట్టూర్చి అన్నాడు, "ఈ విషయం మువ్వడక్కుండా ఉండవని ముందుగానే ఊహించాను. నా ప్రవర్తను చూసి ఎవరూ నాతో చనువుగా మాట్లాడటానికి సాహసించరు. సాహసించి అడిగినవాళ్లకు ఈ విషయంలో యథార్థాన్ని ఎవరికీ చెప్పలేదు. ఇవాళెందుకనో నీతో ప్రశాంతంగా మాట్లాడగలుగుతున్నాను. అలాగే జరిగింది జరిగినట్టుగా ఈ విషయాన్ని చెప్పాలనిపిస్తూంది. ఇవాళ కాకపోతే మిగిలిన కొద్ది జీవితంలో ఎవరికీ చెప్పే అవకాశం దొరకదేమో."

ఆగాడు సీసా మూత తీస్తూ. వినటానికి కుతూహలంగా అతనివంక చూస్తున్నాను. నాలుగు గుక్కలు తాగి, కళ్లు మూసుకుని చెప్పటం మొదలుపెట్టాడు.

"మా దాడులన్నీ గెరిల్లా పద్ధతిలోనే జరిగేవి. బ్రిటిషు ప్రభుత్వాన్ని సాధ్యమైనంతవరకూ సాగనీకుండా, భారతదేశంనుంచి త్రోలివేయాలనే మా ఆశయం. ఎదురుబడి సైన్యాల్ని ఎదిరించేశక్తి మా దళానికి లేదు. అన్ని హంగులతోఉన్న ఇంగ్లీషు ప్రభుత్వాన్ని పడగొట్టటం మా మారుమంది తిరుగుబాటుదారులకు సాధ్యపడనిదయినా, మా ప్రయత్నాలు మేం చేస్తుండేవాళ్లం. దేశంలో ఇతరచోట్లలాగే నాలుగు దళాలుగా విడిపోయి పోలీసు స్టేషన్లనూ, ప్రభుత్వానికి మద్దతుఇచ్చే ధనికుల ఇళ్లనూ దోచుకుంటూ, తుపాకులు, చేతిబాంబులు, వైర్‌లెస్‌సెట్లూ, డబ్బూ, మా దాడులకు పనికివచ్చే ఇతర సామగ్రీ సమకూర్చుకుంటూండేవాళ్లం. ఇదే విధంగా ఆయుధాల్ని నిలవచేసి, సభ్యుల్ని, దళాల్ని బాగా వృద్ధిచేసి, ఒకేసారి పెద్ద ఎత్తున ప్రభుత్వం మీద దెబ్బతీయాలని మా ఉద్దేశ్యం. ఉన్నది కొద్ది మందిమయినా ప్రాణాలకు తెగించి, దాడులకు సిద్ధపడుతూండేసరికి, ప్రాంతంలో అధికారులకు ప్రక్కలో బల్లెంగా తయారయ్యాము.

"ఆ సారి మా దళాలు బస్తరు రాజ్యపు సరిహద్దుల్లో కార్యక్రమాలు కొనసాగించటానికి నిశ్చయించుకున్నాం. కార్యక్రమాన్ని తయారుచేసి, తిరిగి సమావేశమయ్యే సమయాన్ని నిర్ణయించుకుని నాలుగు దళాలుగా విడిపోయాం. మా దళానికి నాయకుడుగా నే నెన్నుకోబడ్డాను.

"సామాన్యంగా మా దాడులు రాత్రిపూటే జరుగుతూండేవి. పగలంతా—శిక్షణా, రాత్రికి జరగవలసిన దాడిని గురించి చర్చా, విశ్రాంతి—వీటిలో గడచిపోయేది. కార్యక్రమాలన్నీ విజయవంతం అవుతూండేసరికి మరింతగా విజృంభించేవాళ్లం. పది రోజులు గడిచేసరికి సరిహద్దు ప్రజలలోనూ, అధికారులలోనూ ఆందోళన రేగింది. ప్రత్యేక సిబ్బందులు రప్పించబడ్డాయి మమ్మల్ని అరికట్టేందుకు. మా ఉనికిని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాము. కొన్నాళ్లపాటు దాడుల్ని కూడా ఆపక తప్పలేదు. ఖాళీగాఉన్న రోజుల్లో మామూలుగా గ్రామాల్లో ప్రజలమధ్య తిరుగుతూ పరిస్థితులూ, అనుపానులూ తెలుసుకుంటూండేవాళ్లం.

"అప్పుడే నాకు దేశాయితో పరిచయమైంది. ఇరవై సంవత్సరాలుంటాయి. బలిష్ఠంగా, ఆరోగ్యంగా ఉండేవాడు. దాడుల్లో అతనికి జోక్యం వుందన్న అనుమానంతో ఊరినుండి వెళ్లగొట్టబడ్డాడట. ఒంటరివాడు. కొత్తసభ్యుల్ని చేర్చి, దళవుల్ని పెంచాలన్న ఉద్దేశ్యంతో, అతను ఒప్పుకోవటంతో మాలో ఒకణ్ణిగా చేసుకున్నాము.

"తుపాకులు కాల్చటమూ, బాంబులు విసిరే పద్ధతి, వైర్‌లెస్‌ను ఉపయోగించే విధమూ—అన్నీ ఒక్కొక్కటే నేర్చుకున్నాడు. మా అందరిలోనూ అతనే చిన్నవాడు. చాలా అమాయకుడిలా కన్పించేవాడు. ఏది చెప్పినా సులభంగా ఆకళించుకొంటూ, త్వరలోనే అందరి సభ్యులతో సమానమయ్యాడు. ఏ కారణంతోనైనా గాని నాకు అతనంటే అభిమానం యేర్పడింది. అతనిగురించిన అన్ని విషయాల్లోనూ ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తుండేవాణ్ణి. ఆ కొద్ది రోజుల్లోనూ నా సోదరుడికంటే మిన్నగా ఆత్మీయత చూపాను.

"ప్రజల్లో రేగిన భయమూ, అలజడీ తగ్గాయి. ప్రత్యేక సిబ్బందులు ప్రభుత్వంచేత ఉపసంహరింపబడ్డాయి. ఈ అవకాశం తీసుకుని మళ్లీ మా కార్యక్రమాలు ప్రారంభించాము. దేశాయికూడా మాతోపాటు పాల్గొనేవాడు. ఎల్లప్పుడూ అతన్ని నాతోనే ఉంచుకుని, యెలాంటి అపాయమూ వాటిల్లకుండా జాగ్రత్త తీసుకుంటూండేవాణ్ణి. మేం జరిపిన ఏడెనిమిది దాడుల అనుభవంతోనూ బాగా ఆరితేరాడు.


# ఎలెక్ట్రిక్ & రేడియో గైడ్


**అభివృద్ధి చేయబడిన క్రొత్త కూర్పు**

ఇంటిలోనే ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి కోర్సు రేడియో రిపేరింగ్ రేడియోమెకానిసం, ఇండ్ల వైరింగ్ నేర్చుకోండి. ఇంటిలోనే రు. 50 లకు ట్రాన్సిస్టర్ రేడియో తయారుచేయుటం నేర్చుకోండి. ఎలెక్ట్రిక్ & రేడియో పనులకు ఉత్తమగైడ్. (900 చిత్రపటములు) ధర రు. 10. వి.పి.పి. చార్జి రు. 2.

## 14 భాషల మాస్టర్:

ఉపాధ్యాయుల సహాయము లేక ఇంటిలోనే చైనీస్, జపానీస్, అరబ్బం, ఫ్రెంచి, రష్యన్ మొ॥ భాషలను నేర్చుకోండి. 14 భాషలు ధర రు. 6/- డ్రాయింగ్ పెయింటింగ్ రు 5-50. టైలరింగ్ & కట్టింగ్ రు.5-50 సెక్స్ అట్లాస్: 325 చిత్రపటములు గల అమెరికన్ ప్రచురణ. ధర: రు. 6/- V.P.P. చార్జి రు. 2/- అదనం.

Tagore Vigyan Mandir (A.10)
Halka No. 13, ALIGARH




కీళ్ల వాతము, వాతపునొప్పులు
[illegible]
[illegible]
స్లోన్స్ లినిమెంట్ ఉపయో
గించండి. స్లోన్స్ మీ నొప్పి
ను తక్షణం దూరంచేస్తుంది.

వార్నర్-లాంబర్ట్
ఫార్మస్యూటికల్ కంపెనీ
([illegible] యు.ఎస్.ఎ.లో స్థాపితము)

# నమ్మక ద్రోహం

"ప్రభుత్వం ఈ సారి మా ఆటల్ని కట్టిపెట్టా లన్న దృఢ నిశ్చయంతో గట్టిగా బందోబస్తు చేసింది ప్రతిఊళ్లో పోలీసులు, సైనికులు రాత్రింబవళ్లు ప్రత్యేకంగా గస్తీలు తిరుగుతున్నారు. ధనవంతుల యిళ్లకు సెంట్రీలను నియమించారు. మా తిరుగుబాటుదార్లలో యే ఒక్కణ్ణి పట్టుకు అప్పగించినా వేయి రూపాయలు బహుమానంగా యిస్తామని ప్రకటించింది ప్రభుత్వం. ఏమయినా మా కార్యక్రమాలు యిదివరకటిలా సులభంగా నెరవేరటంలేదు.

"ఇతర దళాలతో నిర్ణయించుకున్న సమావేశానికి గడువుకూడా దగ్గరకువచ్చింది. ఆ ప్రాంతంలో మా ఆఖరి దాడిగా ఓ పట్టణంమీద జరపాలనుకున్నాం. అది విజయవంతం అయితే పెద్ద మొత్తంలో యుద్ధపరికరాలు, ఆహారవస్తువులు దొరుకుతాయి. దాంతోపాటు దళనాయకుడుగా నా ఘనత యినుమడిస్తుంది. ఏ విధంగానైనా జయప్రదం చేయాలన్న పట్టుదలతోనూ, ఉత్సాహంతోనూ బయలుదేరాము ఆ రాత్రి.

"ఊరు మాటుమణిగే సమయానికి, పట్టణ పొలిమేరల్లోకి జేరుకుని అవకాశంకోసం యెదురు చూస్తున్నాం. మా దాడి జరగటం అంత సులభంగా కన్పించలేదు. అయినా ధైర్యంచేసి ముందుకు సాగాము. అతి జాగ్రత్తగా సైనిక స్థావరపు పరిసరాల్లోకి ప్రవేశించాం. ఆతరువాత కాలు ముందుకు కదిపేందుకు యెలాంటి అవకాశం దొరక లేదు. దళంఅంతా యెదురు చూస్తోంది నా సంజ్ఞకోసం. ధైర్యంచేసి ముందుకు సాగటం అంతశ్రేయస్కరం అనిపించలేదు. సెంట్రీలు చాలా అప్రమత్తతతో ఉన్నారు.

"దూరాన వచ్చే మోటారులైట్లు మా మీద పడకుండా ఆదుర్దాగా వెనక్కు జరగటంలో త్రొక్కిడికి కాళ్లక్రింద యెండుటాకుల చప్పుడయింది. చప్పుడవటమూ, కారు లైట్లు మామీద పడటమూ ఒకేసారి జరిగిపోయింది. సెంట్రీలు మమ్మల్ని పసికట్టేశారు. ఊపిరి ఆగినంత పనయింది. మరేమీ ఆలోచించకుండా వెనక్కు తిరగమని సంజ్ఞ చేశాను. ఊరంతా విజిల్సుతో మారుమ్రోగిపోయింది. వెనక్కుతిరిగి సందులగుండా అడవివైపు పరుగెత్తాము. నా ఈ చర్య పిరికితనంతో చేసిందికాదు. అలాంటి క్లిష్ట సమయంలో వెనక్కి తిరగకుండా ప్రతిఘటించటం అంత శ్రేయస్కరంకాదు. ఎదురుతిరిగి నిలబడి-యెదుటి వాళ్లను ఓడించగల అవకాశం ఉన్నప్పుడే ప్రతిఘటించాలని మా దళం యిదివరకే తీర్మానించుకున్నాం. అలా కాకపోయినట్టయితే దళంలో యే ఒక్క సభ్యుడు మిగిలే అవకాశం ఉండదు. తుపాకుల కెర అవటమో, అరెస్టు కావటమో జరిగిపోతుంది. ఇంకా ప్రాథమికావస్థలోనే ఉన్న మా దళాల కార్యక్రమాలు దెబ్బ తినటమూ, ప్రణాళికలన్నీ విచ్ఛిన్నం అయిపోతాయి.

"సభ్యులంతా దాటిపోయారు. దేశాయి పరుగెత్తలేక పోతున్నాడు త్వరగా; అతనితోపాటే నెమ్మదిగా పరుగెత్తుతూ, అడవి సమీపంలోకి వచ్చేశాము. అంధకారంగా ఉంది. సైనికులు మమ్మల్నింకా వెంటాడుతున్నారు. టార్చిలైటు వెలుతురులో దూరాన పసికట్టి మా లైటువైపు కాల్పులు సాగించారు. మరో వంద గజాలు దాటితే అడవిలోకి ప్రవేశించవచ్చు. గత్యంతరంలేక నేల మీద ప్రాకుతున్నాం. ఉన్నట్టుండి తుపాకి మోతలు ఆగిపోయాయి. అనుమానంగా కాసేపు ఆలోచించి, మళ్లీ లేచి త్వరత్వరగా నడుస్తున్నాం అడవివేపు. అకస్మాత్తుగా మళ్లీ తుపాకులు మోగటమూ, దేశాయి 'అబ్బా' అంటూ కూలిపోవటమూ ఒకేసారి జరిగిపోయాయి. మరో రెప్పపాటులో అతన్ని భుజం మీద వేసుకుని అడవిలో చెట్లమధ్యగా మాయమయ్యాను. బాగా అడవి మధ్యలోకి వచ్చి, దేశాయిని క్రిందికి దించాను. బాగా అలసిపోయాను. అతని కుడికాలిగుండా దూసుకుపోయింది తుపాకిగుండు. చీకట్లో యే ఆకుపసరూ పిండి కట్టుకట్టేందుకు వీల్లేక పోయింది. అతనేమాత్రం నడిచే స్థితిలో లేడు. కాసేపు విశ్రాంతి తీసుకుని, మళ్లీ అతన్ని భుజంమీద వేసుకుని స్థావరానికి జేరాను తెల్లారేప్పటికి.

ఒక వ్యాపారస్థుడు తన కుమారుడికి బోధించిన వ్యాపార సూత్రాలు.

"నాయినా వ్యాపారంలో నీతి నిజాయితీ కావాలి. అన్న మాట" నిలబెట్టుకోటం నిజాయితీ. అసలు మాటివ్వక పోవడం నీతి."

"మా ఆఖరి దాడి విజయవంతం కాలేదే అని బాధగాఉన్నా, అంతటితో మా కార్యక్రమాల్ని ఆపేసి, సమావేశానికి వెళ్ల దలుచుకున్నాం. దేశాయి మాకు సమస్యగా తయారయ్యాడు. అతనప్పుడే ఎక్కడికీ కదిలే పరిస్థితిలో లేడు. మరొకర్ని అతనికి తోడుగా ఉంచి వెళ్లేందుకు ఇష్టంలేక, నేనేఉండి అతని జాగ్రత్త తీసుకోవాలనుకున్నాను. అతని మీది వాత్సల్యమే నన్నలా వెళ్లిపోనీయలేదు. మిగతా వాళ్లందరినీ పంపేసి, నేనూ, దేశాయి అక్కడే ఉండిపోయాము ......"

ఆయాసంగా ఆగాడు. ఇంతసేపూ చెబుతూనే మధ్యలో తాగుతూ మరో సీసా పూర్తిచేశాడు. అంత విపరీతంగా తాగుతూ యిన్నాళ్లు యెలా బ్రతకగలిగాడో నా కాశ్చర్యం వేసింది. నిషా ఆవరించినా, చైతన్యంగానే ఉన్నాడు. మళ్లీ మొదలుపెట్టాడు.

"పదిరోజులు గడిచిపోయాయి. దేశాయి గాయం కూడా కొంచెం కొంచెం మానుతోంది. మరో నాలుగయిదు రోజుల్లో కేంద్ర స్థావరానికి బయల్దేరదా మనుకున్నాము. కాని అనుకోకుండా అతనిలో మార్పు వచ్చింది. తనింక ఈ విధంగా దోపిళ్లూ దాడులూ చేయలేనన్నాడు. అంతటితో తనను వదిలేస్తే జీవితంఅంతా కృతజ్ఞుణ్ణిగా వుంటానన్నాడు. అతని పరివర్తనకు ఆశ్చర్యపోయాను. మళ్లీ ఆ విధంగా బాహ్య ప్రపంచంలోకి వదలటం అతనిమీది మమతకన్నా, మా దళశ్రేయస్సు రీత్యా నాకిష్టంలేకపోయింది. మా రహస్య కార్యక్రమాలన్నీ అతనికి తెలుసు. మమ్మల్నిగురించి ఎలాంటి ఆచూకీ బయటపెట్టినా, మా దళాన్ని నాశనం చేసేంతవరకూ ప్రభుత్వం ఊరుకోదు. వీలు కాదని ఖచ్చితంగా చెప్పేశాను దేశాయితో. తనకెలాంటి ప్రమాదం రాకుండా చూసుకుంటానని భయం వద్దని అతనికి నచ్చజెప్పాను. ముభావంగా ఊరుకున్నాడు. ఇష్టంలేకపోయినా అందుకు సమ్మతించాడనుకుని, సంతృప్తిపడ్డాను.

"అప్పట్నించీ దేశాయి యెప్పుడూ తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు కన్పించేవాడు. తప్పించుకుపోతాడేమో నన్న అనుమానంఉన్నా, కాలి గాయంతో యెక్కడికీ కదలలేడన్న ధైర్యంతో ఉన్నాను. ఒక రోజు అతను నిద్రపోతున్నాడన్న నమ్మకం కలిగాక, తుపాకి పుచ్చుకుని వేటకోసమని బయటకు వెళ్లాను.

"తిరిగి వస్తూండగా దేశాయి యెవరితోనో మాట్లాడుతూండటం వినబడింది. ఆశ్చర్యంగా ఆగి విన్నాను. వైర్‌లెస్‌లో మాట్లాడుతున్నట్లున్నాడు. మధ్యలో నా పేరు వినవచ్చింది. పూర్తిగా వినకుండానే నిశ్చేష్టుణ్ణయి పోయాను.

"దుర్మార్గుడు యెన్నాళ్లుగా జరుపుతున్నాడో ఈ మంతనాలు. అప్పటికే సైన్యం పరిసరాల్లోకి వచ్చేసి ఉంటుంది. ఇన్నాళ్లనుంచీ యెంతగానో వాత్సల్యం చూపించి, అభిమానించినందుకు ఎంత ద్రోహం తలపెట్టాడు! వేయి రూపాయలకోసం నన్నే యెరగా పెట్టాడు. మోసం చేశాడన్నకోపంతో వణికిపోయాను. అతనిమీది అభిమానం, ఆత్మీయత ఒక్కసారిగా మాసిపోయాయి. ఒక్క దెబ్బతో హతం చేయాలన్న కోపంతో, బలంగా కత్తి విసిరాను. అదృష్టవంతుడు. గురితప్పి కణత మీదుగా, చెవి తెగిపోయింది. 'అబ్బా' అంటూ మూలిగాడు దుర్మార్గుడు.

"సైనికులు చుట్టూ వచ్చేస్తున్నారు. వణికిపోయాను. నా ప్రాణాలకోసంకాదు. నేను ప్రాణాలతో పట్టుబడ్డానా, మిగతా అందరి ప్రాణాలకూ మోసం. పరుగెత్తాను తప్పించుకు పోవటానికి."

మిగిలిన సీసాని గబగబా తాగేశాడు. అతని కళ్ల వెంబడి నీళ్లు కారుతున్నాయి. బాధగా బల్లమీద తలవాల్చేశాడు. తర్వాత యేమయిందన్న ఆతృతతో, "అయితే ...." అనే నా మాట పూర్తి కాకుండానే, బల్లమీదే ముఖంఉంచి గొణిగాడు రుద్ధమైన గొంతుతో, "తుపాకిమోతలు, దూరాన బాధగా అరచిన అరుపూ దేశాయికి వినబడ్డాయి."

నా కేమీ అర్థం కాలేదు. కలవరపడ్డాను. ఆ వ్యక్తి పరిస్థితి క్షీణించి పోతున్నట్టనిపించింది. తట్టి లేపాను అనుమానంగా.

"డాక్టరు బాబూ, నన్ను క్షమిస్తావా ? నేనే దేశాయిని ...." అంటూ లేవబోయి, కుప్పగా కూలిపోయాడు బల్లమీద.

భయంగా పిలిచాను రాంభాయ్‌కోసం. ★